# నెల్లూరు నలుమూలలనుండి

**తూర్పుబెంగాల్ సహాయనిధి.**

సూళూరుపేట తా॥ కాంగ్రెస్‌వారు తూర్పుబెంగాల్ శరణార్థుల సహాయార్థం రు 151 లు వసూలుచేసి పంపినారట.

**రాపూరు మీటింగ్.**

తాలూకాలోని నీటివనరుల అభివృద్ధిజేసికొనుటకు సోమశిల, ఉలిందరకనుమ, కండ్లేరుమున్నగు ప్రాజెక్టుల నిర్మించువిషయమై ఆలోచించుటకు రాపూరు లోకల్‌ఫండు సత్రంలో డిసెంబరు 6 తేదీ సమావేశం జరుగుతుంది. తాలూకాకాంగ్రెస్, ఆహార, జిల్లాకాంగ్రెస్ కమిటీసభ్యులు రావలెనని తా॥ కాం॥ కార్యదర్శి వెంకట్రత్నంగారు పిలుస్తున్నారు.

**రైలుస్టేషన్.**

నెల్లూరు పెద్దరైలుస్టేషనుకు రెండుగేట్లున్నవి. కాని ఎప్పుడూ ఒకటి మూసుకొనివుంటుంది. పెన్న వచ్చి జనంపొర్లినా దాన్ని తెరువగూడదా?

**వి. ఆర్. కాలేజి బిల్డింగ్.**

ఇది టిప్పుసుల్తాన్ కాలంనాటిదిగున్నది. ఏమాత్రం మబ్బువేసినా పిల్లలు యింటికిపోవలసిందే. దీని ఖర్మ ఎప్పుడీడేరుతుందో.

## అవి - ఇవి

నాదెళ్లపావన్న అన్నట్లు "పెటుగారనియేరు-పూటుకూరు" వాస్తవ్యురాలు నెల్లూరు రామమ్మగారు మరణశాసనంలో 30 వేలదాకా దానధర్మాలకు వ్రాసినట్లున్నూ, అందులో కస్తూరిదేవివిద్యాలయానికిగూడా 5 వేల విరాళం వ్రాసినట్లున్నూ తెలుస్తుంది. మొదటి మసూదా ప్రకారం 15 వేలు వ్రాయించకపోయినావా పట్టయ్యా!

5. లక్షలఆస్తి. సంతానంలేని ఒక్కకూతురు. ఇలాటివారలు 5 వేలు 15 వేలుగాకపాతే స్త్రీలసంస్థకు ఒక లక్ష ఎందుకు వ్రాయగూడదు చెప్పండి? యింకా సుసర్మ దేశం. పశ్చాత్తాపకేరా లేదు.

ఈ అన్నికి ఒకటికే రెండుమూడు దావాలువేట్లున్నవి. ఇంతకూ ఆమె బ్రతికియుండగానే ముందుగా మంచి శాస్త్ర ప్రకారం వ్రాయించి రిజిస్టరుచేయించియుంటె యెంత బాగుండేది.

* * *

నెల్లూరు తా॥ విడవలూరుపాలెం గ్రామసంఘాధ్యక్షుడు అక్టోబరు 31 తేది తెచ్చినగుడ్డలను యీతేది వరకు గ్రామస్థులకు పంచలేదట

సూళూరుపేట హోల్‌సేల్‌డీలరు దొరవారిసత్రం ఒకఅంగడికి 12 జతల చీరలిచ్చినట్లు లెక్కవ్రాసి 2 జతలుమాత్రమే యిచ్చినాడట.

ఇంటిదొంగను యీశ్వరుడైనా పట్టలేడు.

* * *

సూళూరుపేటలో పక్రమంగాఏర్పడ్డ సంఘాన్ని పూచికపుల్లగావేసి పార్లమెంటరీ సెక్రటరి రాఘవయ్య తనశిష్యుడైన మద్యనిషేధ ప్రచారకుడు, అభినవ రామదాసు చంద్రారెడ్డిని, వారి ప్రముఖగణ లనుసయమించారు - పాలనసంఘంలోవున్న సేనాటి వెంకటరెడ్డిని యిక్కడ తీసివేయడమేగాక, వాళ్ళ స్వగ్రామమైన వెంగ్లూరుపాడు గ్రామసంఘంలో నుండిగూడా తీసిపారవేయడానికి ప్లానువేశారు. రిప్లీ తహశీల్‌దారు ఆగ్రామస్థులను వెంకటరెడ్డినక్కర్లేదని వ్రాసియివ్వమని అడిగాడట. వెంకటరెడ్డిలేకపోతే యిక ఆగ్రామసంఘమే మాకువద్దన్నారట ఆగ్రామస్థులు. చెవులుదులుపుకొని వచ్చాడట అధికారి.

ఈవెంకటరెడ్డి ఎవరో తెలుసునా? జండా సత్యాగ్రహంలో నాగపూరుకుగూడా వెళ్ళి అదిమొదలు ప్రతి సైద్ధాంతిక్రోగ్రామంలో తలదూర్చి త్యాగంచేస్తున్న స్వచ్ఛమైన కాంగ్రెసువాది. అతన్ని తీసివేయడానికి రాఘవయ్యకు యెన్నిగుండెలు వచ్చినవో భగవంతునికే యెరుక. 'సాగినంతకాలం సాగనీ' అన్నారు - చాలతే పడమన్నారు.

ఎంతకాలమీ అధికార దుర్వినియోగము?

* * *

నెల్లూరు టవున్ సర్కిల్‌ఇన్‌స్పెక్టరు చంద్రమౌళిగారిని పోడిలికిమార్చారు. వారికిబదులు యం. పట్టాభిగారు చార్జితీసుకున్నారు. వీరు వెనక అల్లూరు సబ్‌ఇన్‌స్పెక్టరుగా వుండి వైర్ర్యం పోలీసుశాఖకు మార్చుకొనిన వ్యక్తి.

* * *

తనఆస్తినిగూర్చి బ్రతికివుండగా సరైన కట్టుదిట్టాలు చేయకుండా మరణించిన ఒక ధనవంతురాలి యొక్క బొటనవ్రేలు స్మశానంలోనుంచి అంతర్ధానమైనట్లు యిప్పుడే వార్తవచ్చింది.

ఇంతమాత్రంతో నమ్మలేము; నమ్మలేము. అయినా విచారించి చెప్పగలము.

ఓ పెద్ద భగవానుడా ఏ మాంత్రికసంచిలో యింకా ఏలాటి తంత్రక్రియలున్నవయ్యా.

* * *

మనుబోలుస్టేషన్ సమీపంలో లక్ష్మీనరసింహాపురం చెదలవాడ బలరామయ్య పర్మిటుకు మించి మిషనునుండి బియ్యం తీసుకపోతుంటే H.G. 541 పోలీసు పట్టుకున్నారు. —కొరవ 8 వ పేజీలో

వెంకటగిరి దుండగాలు.

## అక్కంపేట సుక్తివసూలు

మనుబోలు తా॥ అక్కంపేట గ్రామం అన్ని గ్రామాలతోపాటు గత వసలికి నష్టపోయి తిండికే లేక లేషగాగింజలు తెచ్చుకొని నానా అగచాట్లు పడుతుంటే, వైర్లు ఎండిపోయిన భూములకు శిస్తులు చెల్లమని యెస్టేటువారు లగాలగాయిగా బాధిస్తున్నారు. జమీందారీలు పోతవనే కారణంతో దీపముండగానే మేల్కొనాలని క్రమమో, అక్రమమో, బకాయిలన్నిటిని రాబట్టుకోవాలని అక్రమానికి దిగారు. భగవంతుడు మాకేమి దారిజూపిస్తాడో? —ఒక రైతు.

---

**సోమరాజుపల్లె నారపనాయుడుగారి నిర్యాణం.**

వీరు 16 తేది ఉ॥ 6 గం॥కు రాపూరులో హఠాత్తుగా కాలధర్మమునందిరి. వీరికి కర్మ డిసెంబరు 10 ప్రారంభం, 11 తేది ఆరాధన జరుగును. వీరు పేదతనంలో గూడా విద్యానందాన్ని అనుభవిస్తున్న స్థితప్రజ్ఞులు. —ఒక గురుభక్తుడు.

## హరిజన దేవాలయ ప్రవేశము.

హరిజననాయకుడు టి. యస్. మూర్తిగారి వాయిదాప్రకారము పెండుపేటనుండి పాకాల హరిజనులు ఒక వెయ్యిరూపాయలు చందాతో 3-1-47 ముక్కోటి ఏకాదశినాడు ప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించకపోయినా, తిరుపతి వెంకటేశ్వరులకొండ ఎక్కుటకు తీర్మానించిరట—

* * *


నెల్లూరు శ్రీ రంగనాయకుల దేవాలయం. మూలస్థానేశ్వరుని దేవాలయం. కాళహస్తిలోని ఈశ్వరుని దేవాలయం, వీటిలో హరిజనప్రవేశ అనుమతికై మద్రాసు యెంతోమెంటు బోర్డువారు, ధర్మకర్తలు అనుమతినీయకొని ప్రభుత్వమునకు సిఫార్సుచేసిరి.

—— —పొట్టి శ్రీరాములు.

ఆదివాసుల విచారణ సంఘంవారు గత రాత్రి నెల్లూరువచ్చిరి. ఇక్కడ యానాది హాస్టలు మున్నగువని దర్శించిరి. అల్లూరుకు పోయియున్నారు.







ప్రతిపంటలోనూ నేలలో సహజంగావుండే భౌతిక పదార్థములు తగ్గిపోతయ్యి.

మనకు మామూలుగా లభించేపంట అభివృద్ధి కావాలంటే ఈతగ్గిపోయే భౌతికపదార్థాల మొత్తం మళ్లీ నేలకు చేర్చబడాలి.

మీభూమికి తగినంత ఫాస్‌ఫేట్ ఎరువులు వెయ్యండి. దానిఫలితంగా మీకు సారవంతమైన పంట ఇమ్మడిగా లభిస్తుంది.

డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు ధాన్యాలు, వరి, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పత్తి, కూరగాయలు, జొన్న జనప మొదలైన వాటిని పండించే భూములకు ముఖ్యంగా పనికొస్తాయి.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసియమ్

సూపరు ఫాస్ఫేట్లు

సూపరు ఫాస్‌ఫేట్లనుగురించి పరిపూర్ణ ప్రయోజనాలకు వివరాలకు రాయండి.

డి. సి. యమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211, నజాఫ్‌ఘర్‌రోడ్డు, ఢిల్లీ.

# సాధారణవార్తలు.

బర్మా ఆర్థికమంత్రి టీటున్ అను దేశభక్తుడు తన వేతనం పూర్తిగా దేశంకొరకే యిచ్చివేస్తా నన్నాడు.

• • •

ఢిల్లీలో ప్రజాపరిషత్తుకు పెళ్ళేసభ్యులకు రక్షణ ఏర్పాట్లు చేస్తారట.

• • •

మద్రాసుఅసెంబ్లీ డిసెంబరులోసమావేశంకాదనీ, జనవరి మధ్యకాలంలో సమావేశమవుతుందని ప్రక టించారు.

• • •

సింధురాష్ట్రంలోని ఖైర్‌పూర్ సంస్థానంలో ఖద్దరు టోపీలను యింకా నిషేధిస్తున్నారు. స్వాతంత్ర్యం రేది వాళ్లకింకా తెలియదుగాబోలు.

• • •

మద్రాసురాష్ట్రంలో మతసామరస్యానికి ప్రధాని ప్రకాశంగారును అసెంబ్లీ ముస్లింలీగ్‌పార్టీ నాయకు డును కలిసి ఒక పెద్ద విజ్ఞాపనచేశారు. ఇందులో ఇద్దరుకలసి రాష్ట్రప్రతిష్ఠను యెంతగానో ఆశించారు.

• • •

పోలీసుల్లోతప్ప మిగత శాఖలన్నిటిల్లో ఫ్రీంకు ఉద్యోగాలివ్వాలని ఒరిస్సాప్రధాని చెప్పారు.

• • •

అఖిలభారత మోటార్‌యూనియను కాంగ్రెస్ మహాసభ యీనెల 28 తేది ఢిల్లీలో జరుగుతుంది. డాక్టరు పట్టాభిగా రధ్యక్షత వహిస్తారు.

• • •

నిమ్నజాతుల కోర్కెలను మన్నించకపోతే వారు ఇస్లాంమతంలో కలసిపోగలరని డాక్టరు అంబేద్కరు అన్నారు. బ్రిటిషువారు ఇండియాను వదిలేలోపుగ నిమ్నజాతుల కోర్కెలను మన్నించాలంట.

• • •

కొచ్చిన్ సంస్థానంలో మద్యనిషేధం అమలు జరుప నిశ్చయించారు. త్రాగుడువల్ల ఆసంస్థానానికి సాలకు 60 లక్షలు వస్తుందట. ఈనష్టాన్ని పూడ్చు కునేవిషయం ముందు ఆలోచించుకుంటారు.

## స్థానికసంస్థల యెన్నికలు వాయిదావేయడ మనుచితం

ఆ. రా. కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన.

ఇటీవల స్థానికసంస్థల యెన్నికలను మద్రాసు ప్రభుత్వమువారు కాలపర్ణయంలేకుండా కుట్టకుదన వాయిదావేయడం బాగులేదని, ఆగష్టువిప్లవానంతరం అర్థ్వయిజరీదాస్తు రొంగదారినవచ్చిన సభ్యులస్థానే మనవారినింతవరకు వుంచకుండడం సబబుగాదని, అప్పీల్లు, దరఖాస్తులు, రుసుములు యివన్నీ యేమి చేస్తారనీ పలువురు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్య దర్శిని ఒత్తిడిచేయగా కమిటీలోచర్చించబడి పైఅంశే పములన్నీ సమంజసంగానున్నందున జనవరిలోపుగ ఎన్నికలుజరగాలని తీర్మానించారు. ఆప్రకారం రాష్ట్ర కాంగ్రెసువారు ప్రధానినిచూచి తెలుపగా సాధ్యమై నంతవరకు జనవరిలో జరుపుతామన్నారు. కావున చెల్లించిన రుసుములకై ఆందోళనపడరదనీ, త్వరలోనే అప్పీల్లు పరిష్కరింపబడుతవని రాష్ట్రకాంగ్రెస్ కార్య దర్శిగారు తెలుపుతున్నారు.

—

## అతివృష్టి వల్ల గుంటూరుజిల్లాలో గొప్ప నష్టం

గతవారం గుంటూరుజిల్లాలో, మరీ తెనాలి ఆ ప్రాంతాల్లో విపరీతమైనవర్షాలు కురిసినవి. ఎక్కడ చూచినా తెల్లగా వెల్లువలే. పంటభూములు కనిపడనే లేదు. పంటలు అమితంగా నాశనమైపోయినవి. గ్రా మాల్లో యెక్కడబడ్డినా మోకాటిలోతునీళ్లే. వ్యవ సాయకూలీల పూరిగుడిసెలు ఒకటీగూడ లంతులేదు. అనేక హరిజనవాడలు అమాంతంగా మునిగిపోయి నవి. అనేకమంది పేదవారు బహుకష్టపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే సహాయపడడముచితము.

—

బొంబాయిరాష్ట్రంలో బహుభార్య నిషేధచట్టం అమలుపెట్టారు.

వెంకటగిరితాలూకా

## జమీన్‌రైతు మహాసభ

ఇష్టాగోష్ఠి సమావేశం.

ఈ జమీన్‌దారీలో జరుగు దుండగాలు బలంగా వున్నవి. తలాదారాలు మున్నగు నీటివసతులు బాగు చేయక, పండినా ఎండినా శిస్తు పెమ్మని బాధిస్తూ, రిమీషన్లుయివ్వక, పచ్చిమేతవును ఉపయోగించే ఆకుగూడా యివ్వక ఇంకా యెన్నో, నానాబాధలు పెడుతున్నారు. కావున మహాసభ జరిపి రైతుల కష్టములు ప్రభుత్వమునకు నివేదించి రక్షణ కర్తవ్యా న్నిగూర్చి ఆలోచింపవలసియున్నది.

కాబట్టి 30—11—48 తేది పగలు 2 గంటలకు పున్నేపల్లెలో తాలూకాలోని ముఖ్యరైతుల యిష్టా గోష్ఠి సమావేశము జరుగును.

అందు మహాసభ జరుగు తేది, ప్రదేశము, అధ్య క్షనిర్ణయము, ఆహ్వానసంఘ ఏర్పాటు జరుగును.

తాలూకాలోని ముఖ్యరైతులెల్లరు దయచేయ ప్రార్థన

గుజ్జలపూడి వెంకటసుబ్బానాయుడు, కాటూరు వెంకటరెడ్డి, ఎల్ల వెంకటసుబ్బారెడ్డి.

—

సోమశిలప్రాజెక్టు.

సోమశిల ప్రాజెక్టువిషయం వెనక 40 సంవత్సరాల క్రిందట అన్వేషణజరిగి ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ అన్వేషణకు తీసుకున్నారు. దీనిసంబంధించి అమెరికానుండి యింజనీరు వస్తాడట. ఇక్కడ చీఫ్ ఇంజనీయరు మొన్న 12 తేది వెళ్లి వచ్చారు. ముహూర్తం యెప్పుడో!

—

సన్యాసులు రాజకీయాల్లో పాల్గొనరాదని, ఆ మాదిరి అక్కడ ప్రభుత్వం శాసనంచేయాలని, శాసనం చేసేవరకు ఉపవాసంవుంటానని కొలంబోలో ఒక సన్యాసి వుపవాసం ప్రారంభించాడు.

## నెల్లూరుముచ్చట్లు: కొరవ

ఉదయగిరితాలూకావారు ఒక అభివృద్ధిసంఘ మును స్థాపించిరి. తాత్కాలిక అధ్యక్షులుగా సిసిపాటి వెంకటసుబ్బయ్యగారిని, కార్యదర్శిగా అగస్త్యరాజు సుబ్బరాయుడుగారిని యెన్నుకొనిరి. 18—12—48 తేది ఉదయగిరిలో సమావేశమై స్థిరకార్యవర్గాన్ని యెన్నుకొని కార్యక్రమానికి ఉపక్రమింతురు. కార్య సాధకుడు వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షత యీ సంఘం ఆదర్శప్రాయంగా కృషిచేస్తుందని మా యా శయము. వెంకటసుబ్బయ్యలాంటి ఆడంబర రహిత కార్యదక్షులు, జిల్లా అభివృద్ధి సంఘ సారథ్యాన్ని వహించి పనిచేస్తే జిల్లానీటివసతులు బాగుపడగలవు.

* * *

వెంకటాచలం రేషనుషాపు బియ్యంలో యెక్కువ భాగం ఇసుక కలుపుతున్నారని రెవెన్యూ మెంబరుకు పదు పద్మనాభయ్యగారి స్వానుభవం. కొత్తగా యిసు కను గూడా రేషన్‌లోకలిపారా ఏమిటి?

* * *

నల్లూరుకంట్రోల్ పేరట: గుడ్డలుగాని, యితర వస్తువులుగాని తమకు లభ్యంకావడంలేదనిన్నీ డైవ ర్లంటుగారితో, నాయుడుగారితో చెప్పుకుంటే పెడచె విని పెట్టుతున్నారనీ పిర్యాదు.

వీరరాఘవరెడ్డిగారూ! అదేమిటో విచారించవయ్యా.

* * *

పిచ్చికుక్కలు:—పిచ్చికుక్కగారు పిచ్చిసకళ్ళ ఎదుక. కోత ఏదికరచినా అప్పుడే యీ క్రిందివారి వద్దకుపోతే విషాన్నికక్కిస్తారు. ఓకుగంటి వెంకట సుబ్బయ్యగారుగూడా తమ పిల్లలవిషయంలో స్వాను భవాన్ని చెపుతున్నారు.

వేలూరు అరుణాచలంగారు,
కృష్ణమందిరంవీధి - నెల్లూరు.

* * *

నెల్లూరు ఆసీసర్ల క్లబ్బుకు ప్రక్కన ఒక పూరి గుడిసెలో పేట్లాట జరుగుతుంటే 8 తేది వి. సుబ్బయ్య, పి. మన్నారు, ఎ. హనుమంతు అను ముగ్గురిని జిల్లా సూపరెంటు పట్టుకున్నారు. 11 తేదిన విచారించి సుబ్బయ్య, మన్నారులకు చెరి 20 రూ. జరిమానా, హనుమంతుకు వారం శిక్ష విధించారు.


# ది న్యూఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్‌ఆఫీసు - బొంబాయి

## అగ్ని, సౌకా, ప్రమాద, జీవితభీమా వ్యాపారాలు నిర్వహిస్తారు

ఆక్టింగు చెర్మెన్: జె· ఆర్· డి· తాతాగారు

జీవిత భీమా వ్యాపార సంఖ్యలు

| | |
|---|---|
| 1945 లో కొత్త వ్యాపారం | ఎనిమిదికోట్లకు పైగా |
| 1945 లో డిసంబర్ 31 వ తేదినాటికి మొత్తం వ్యాపారం | ఇరవై ఏడుకోట్లకు పైగా |

ఆర్థిక సంఖ్యలు

| | |
|---|---|
| పెయిడ్ అప్ క్యాపిటల్ | రు. 71,21,055 |
| మొత్తం నిధులు | ఏడు కోట్లకు పైగా |
| మొత్తం ఆస్తులు | దాదాపు తొమ్మిదికోట్లు |
| స్థాపిత మైనప్పటినుంచి చేరిన మొత్తం ప్రీమియం | రు. 24 కోట్లకు పైగా |
| చెల్లించిన క్లెయిముల మొత్తం | రు. 12 కోట్లకు పైగా |

భీమా చేయదానికిగాని, ప్రాతినిధ్యం వహించదానికిగాని సర్వోత్తమమైన భారతీయ కంపెనీ.

ఈ క్రింది విలాసానికి వ్రాయండి.

వై. బి. రెడ్డి
సెక్రటరి
సబ్ ఆఫీసు, పోస్టుబాక్సు నెం. 39. నెల్లూరు.

కె. గణపతి
బ్రాంచి మేనేజరు,
ఫస్టులైన్ బీచి, మద్రాసు.


Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.